విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 17, మార్చి 2024 | 8 పేజీలు

ఉంటే భూమిలో .. లేదంటే జైల్లో ..

వికలాంగులకు అన్యాయం జరిగితే ఊరుకోం - సీపీఐ

ప్రతి వికలాంగుడికి మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని కేటాయించాలి

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ పట్టణంలో వికలాంగులు పెద్ద ఎత్తున స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో చుట్టూ కళ్ళులేని కాళ్లు లేని నోరులేని అభాగ్యులు అనేకమార్లు

2

బిజెపి, జనసేన, టీడీపీ ఐక్యంగా జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అరాచక వైసిపి పార్టీని సమిష్టి కృషితో గద్దె దించుతామని బిజెపి జనసేన టిడిపి నాయకులు అన్నారు శనివారం కడప నగరంలోని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చిలకలూరిపేటలో ప్రధాని మోడీ, పవన్ కళ్యాణ్, చంద్రబాబు సభకు హాజరు అవుతున్నారు.వైసిపి ప్రభుత్వం అన్నీ రంగాల్లో విఫలం అయ్యింది ప్రజలకు వివరిస్తామన్నారు. జిల్లాలో ఎన్నికలకు ఎలా ముందుకు వెళ్లాలన్న దాని పై కార్యాచరణ సిద్ధం చేసామనరు. 2014 ఎన్నికల్లో బీజేపీ పొత్తు తో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసామన్నారు. రాష్ట్రంలో అన్నీ వర్గాల పై దాడులు పెరిగిపోయాయి కుల మత తేడా లేకుండా దాడులు జరుగుతున్నాయని తెలిపారు.రాక్షస ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి పొద్దు పెట్టుకుని ఉమ్మడిగా ఎన్నికల బరిలో దిగుతున్నామన్నారు. బిజెపి, జనసేన, టీడీపీ ల పొత్తు పవిత్రమైన పొత్తు అన్నారు. జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగులను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. కడప కొప్పర్తి పారిశ్రామిక వాడలో కొత్త ఇండస్ట్రీస్ రావడం లేదన్నారు. కడప లో డిప్యూటీ సిఎం అంజాద్ బాషా,మేయర్ సురేష్ బాబు, డిప్యూటీ మేయర్ లు భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. బిజెపి మైనార్టీలకు వ్యతిరేకం కాదని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, కడప నియోజకవర్గ అభ్యర్థి మాధవి రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు

2

సీఏఏ చట్టానికి వ్యతిరేకంగా రాజకీయ, ప్రజా సంఘాల ర్యాలీ

విశాలాంధ్ర-కడప రూరల్ : 140 కోట్ల మంది భారతీయుల పవిత్ర గ్రంథమైన భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలనుకున్న బిజెపి ఆర్ఎస్ఎస్‌లను భారతీయులు క్షమించరని బిజెపి ఎత్తుగడలను కుట్రలను చిత్తుగా ఓడించి తీరుతారని వివిధ రాజకీయ పార్టీల ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. రాజ్యాంగ వ్యతిరేక సిఏఏ చట్టానికి వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అల్మాస్ పేట సర్కిల్ నుండి పాత కలెక్టర్ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా బాబు బాయ్, గాలి చంద్ర, జి చంద్రశేఖర్, మల్లెల భాస్కర్ రవిశంకర్ రెడ్డి, జాకీర్ మౌలానా, అలీ ఖాన్, సంపత్ కుమార్, సల్లావుద్దీన్, డాక్టర్ ఓబుల్ రెడ్డి, శివారెడ్డి, చాంద్ బాషా మాట్లాడుతూ భారతీయుల పవిత్ర గ్రంథమైన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 మతం, జాతి, కులం, లింగం లేదా జన్మస్థలం ఆధారంగా భారతదేశ భూభాగంలో చట్టం ముందు ఎలాంటి వివక్షత లేకుండా పౌరులందరికీ సమానమైన అవకాశాలను విశ్వాసాలను కలిగి ఉండే హక్కును ఇచ్చిందని,కాని ప్రస్తుత రూపంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సిఏఏ మౌలిక రాజ్యాంగ లక్ష్యానికి వ్యతిరేకంగా ఉన్నదని, ఈ సిఏఏ చట్టం భారతదేశ పౌరుల హక్కులను హరించడమే కాక అంతర్జాతీయంగా భారతదేశ ప్రతిష్టను మంటగలిపే విధంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఎన్నికల కోడ్ నేపథ్యం మరోవైపు ముస్లింలు ఉపవాసం ఉంటున్న సందర్భంలో సమాజంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టి దేశాన్ని అస్థిరతపరిచే ఉద్దేశంతో బిజెపి సిఏఏ చట్టాన్ని అమలు చేయడానికి పూనుకున్నదని దీన్ని పోరాటాలతో తిప్పుకొట్టడానికి ప్రజలందరూ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. మోడీ 10 సంవత్సరాల పాలనలో ప్రజల అభివృద్ధి కోసం ఏం చేశాడో చెప్పి ఓట్లు అడగకుండా అందుకు భిన్నంగా మైనార్టీలను శత్రువులుగా చూపుతూ తన పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకొని మళ్లీ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతోనే ఈ సి ఏ ఏ చట్టాన్ని తీసుకొచ్చారని ప్రజలు బిజెపి ప్రభుత్వ కుట్రలను అర్థం చేసుకోలేనంత అమాయకులు కాదని కచ్చితంగా బిజెపికి రాజకీయ సమాధి కట్టి తీరుతారని హెచ్చరించారు. రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులను అప్పుల ఊబి నుండి విముక్తి చేయాలని ఢిల్లీని చుట్టుముట్టి నాగళ్ళతో సవాల్ విసురుతా ఉంటే దానికి సమాధానం చెప్పలేక పరిష్కారాన్ని చూపలేక తప్పించుకొని తిరుగుతూ ఈ రైతు ఉద్యమం నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి ఆగ మేఘాల మీద ఎన్నికల ముందు సి ఏ ఏ

2

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

- కరువు మండలాల్లో ఉపాధి పనులపై ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర- రాయచోటి టౌన్: రానున్న వేసవిలో జిల్లాలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి వివరించారు. శనివారం విజయవాడలోని క్యాం పు కార్యాలయం నుంచి గ్రూప్- 1 పరీక్షలకు సంబం ధించిన సూచనలు, ఎన్నికల మోడల్ కోడ్ ప్రవర్తన, ఎంఎస్ ఎంఈ, పంచాయతీరాజ్ - గ్రామీణాభివృద్ధి, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగునీటి ఎద్దడి నివారణ, వైద్య ఆరోగ్యం, జనన మరణాల నమోదు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, డిఆర్ఓ సత్యనారాయణ రావు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలుపరచాలన్నారు. ప్రభుత్వ పథకాలలో ఇప్పటికే ఆమోదం పొంది ప్రారంభించి ఇంకా పూర్తికాని పనులను పూర్తి చేయాలన్నారు. కొత్త పనులను చేపట్ట రాదన్నారు. రానున్న వేసవికాలంలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగునీటి ఎద్దడి రాకుండా తగిన కార్యాచరణ ప్రణాళికల రూపొందించుకొని ముందుకు వెళ్లాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో నీటి సరఫరాను పరిశీలించి నీటి ఎద్దడికి గురి అయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించి అవసరమైన ప్రాంతాలలో నీటి సరఫరాను పునరుద్ధరించడం, రవాణాకు తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను

2

రాయలసీమలో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

షర్మిలారెడ్డితో చర్చించిన తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: రాగల సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రాయలసీమలో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు సాగుతోంది. ఆ మేరకు పీసీసీ చీఫ్ షర్మిలారెడ్డితో ఆ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ప్రత్యేకంగా చర్చించారు. కడప నగరంలో మాజీ మంత్రి వైఎస్ వివేకా వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి షర్మిలారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీమ అభ్యర్థులు తదితర అంశాలపై షర్మిలారెడ్డితో తులసిరెడ్డి సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది.ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా పేరుగాంచిన రాయలసీమలో ఎలాగైనా పట్టు -2లో

ప్రత్యేక హోదా హామీకి పదేళ్లు పూర్తి..!

- నేడు రాష్ట్రానికి ప్రధాని రాక- రెండోసారి అడిగిడుతున్న మోడీ- ఒకే వేదికపై ముగ్గురు నేతల కలయిక



విశాలాంధ్ర-పులివెందుల: విభజన సందర్భంగా తాము అధికారంకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు అప్పటి బిజెపి నేత, ప్రస్తుతం ప్రధాని మోదీ పదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామని ఇచ్చిన హామీకి దాదాపు పదేళ్లు పూర్తి కావస్తోంది. ఆంధ్రప్రదేశ్ లోని చిలకలూరిపేట నియోజకవర్గ బొప్పుడి గ్రామంలో ఆదివారం కూటమి ఆధ్వర్యంలో ప్రజాగళం పేరిట నిర్వహించనున్న బహిరంగ సభకు ప్రధాని మోదీ హాజరవుతున్నారు. ఒకే వేదికపై మోదీ తోపాటు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ ముగ్గురు నేతలు కలవనుండడంతో రాష్ట్ర ప్రజానీకం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ప్రజాగళం ఏమి చెబుతుందా అన్న అంశం సర్వత్ర ఆసక్తిగా మారింది. గతం ఒక్కసారి అవలోకనం చేసుకుంటే... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విభజనవాదం తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో విభజన అనివార్యమైంది. అప్పటి యూపీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో సమైక్యాంధ్రప్రదేశ్ నుంచి 2014 జూన్ రెండో తేదీన నవ్యాంధ్రప్రదేశ్ గా అవతరించింది. అనంతరం అధికారం చేపట్టిన టిడిపి వ్యవస్థాపకులు నారా చంద్రబాబునాయుడు జూన్ 8వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణంలో భాగంగా అప్పట్లో సుమారు 25 వేల మంది రైతుల నుంచి దాదాపు 30 వేల ఎకరాల భూమిని సేకరించారు. రాజధాని నిర్మాణంలో భాగంగా ఉద్దండరాయునిపాలెంలో 2015 అక్టోబర్ 22 విజయదశమి రోజున ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఆ తరువాత 2016 జనవరిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తాత్కాలిక సచివాలయ భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. నాటినుండి నేటి వరకు విభజన అంశాలు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో నెరవేరలేదు. విభజన సందర్భంగా నవ్యాంధ్రప్రదేశ్ కు యూపీఏ ప్రభుత్వం ఐదేళ్ల ప్రత్యేక హోదా, రాజధాని

2

ప్రత్యేక హెూదా హామీకి పదేళ్లు పూర్తి..!

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యత మరిన్ని అంశాలను ప్రకటించింది, అదే సందర్భంలో అప్పటి బిజెపి నేతలు తాము అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్లు ప్రత్యేక హెూదా కల్పిస్తామని, అద్భుతమైన రాజధానిని నిర్మిస్తామని, పోలవరం ప్రాజెక్ట్‌నకు జాతీయ హెూదా కల్పిస్తామని పార్లమెంట్ సాక్షిగా హామీ ఇచ్చారు. అప్పట్లో అధికారం చేపట్టిన టిడిపి ప్రభుత్వం నాలుగేళ్లు గడిచినా ప్రత్యేక హెూదా ఊసే లేదు. టిడిపి పాలన చివరి దశలో ప్రత్యేక హెూదా కావాలంటూ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ధర్మ పోరాటం చేసినా కేంద్రం సచేమీరా అంది. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న వైయస్ జగన్ తాము అధికారంలోకి రాగానే ప్రత్యేక హెూదా సాధిస్తామంటూ అనేక సందర్భాల్లో బహిరంగ ప్రకటన చేశారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టింది. ఐదేళ్లు గడిచినా ప్రత్యేక హెూదా అంశం కేంద్రం ప్రస్తావించలేదు. పైగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ముగిసిన అధ్యాయం అంటూ కేంద్రం తేల్చి చెప్పింది. ఇలా కాలగమనంలో పదేళ్లపాటు కొనసాగినా ప్రత్యేక హెూదా అంశం ఇంకా తేలను లేదు. ఇదిలా ఉండగా 2024 ఎన్నికలకు సంబంధించి బిజెపి, టిడిపి, జనసేన కూటమిగా బరిలో దిగనున్నాయి. ఈ నేపథ్యంలో మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ముగ్గురు ఆదివారం బొప్పడి బహిరంగ సభలో పాల్గొననున్నారు. మరి ఈ సందర్భంగా ప్రత్యేక హెూదా అంశంపై ఎలాంటి హామీ ఇస్తారో అంటూ రాష్ట్ర ప్రజలు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ప్రజా గళం ఏం చెబుతుందో వేచి చూద్దాం.

రాయలసీమలో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

సాధించాలన్న యోచనలో కాంగ్రెస్ అధిష్టానం సన్నాహాలు ప్రారంభించింది. 2024 ఎన్నికలల్లో బిజెపి, టిడిపి, జనసేన కూటమిగా ఏర్పడిన విషయం తెలిసింది. ఇప్పటి వరకు కాంగ్రెస్‌పార్టీ మాత్రం ఒంటరిపోరుకే సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఒకవేళ కమ్యూనిస్టు పార్టీలతో జతకలిస్తే అభ్యర్థుల ఎంపికలో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉందని సామాజిక విశ్లేషకులు చెబుతున్నారు. వీలైనంత వరకు అటు అసెంబ్లీ ఇటు లోక్‌సభ స్థానాలల్లో బలమైన అభ్యర్థులు నిలపాలనే ఆలోచనలో కాంగ్రెస్ యోచిస్తోంది. మొత్తంమీద ఈ దఫా జరిగే ఎన్నికల్లో రాయలసీమ నుంచి అత్యధిక స్థానాలను కైవశం చేసుకునేందుకు కాంగ్రెస్‌పార్టీ ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఆ దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు ఏమేరకు విజయం సాధిస్తారో వేచిచూడాల్సిందే.

ఉంటే భూమిలో .. లేదంటే జైల్లో ..

(మొదటి పేజీ తరువాయి)

మమ్ము లను ఆదుకోండి మాకు ఇంటి స్థలాలు ఇవ్వండి అని తిరిగి తిరిగి ఓపిక లేక భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటం నిన్నటి రోజున నిర్వహించడం జరిగింది. ఈ పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ మద్దతునిస్తూ గుడిసెలు వేయించడం జరిగింది స్థానిక కమిషనర్ వికలాంగులనే దయాదాక్షణం లేకుండా వారు వేసుకున్న గుడిసెలను పీకి వేసి మీరు ఇక్కడి నుంచి పారిపోండి వెళ్లిపోండి అని మాట్లాడడం సబబు కాదని బద్వేల్ పట్టణంలో అనేక స్థలాలు మున్సిపాలిటీ కోసం పెట్టిన పబ్లిక్ స్థలాలు కూడా కబ్జాకు గురవుతుంటే పట్టించుకోని మున్సిపల్ అధికారులు ఇల్లు లేని విభిన్న ప్రతిభావంతులు గుడిసె వేసుకుంటే వారిని చిదరించుకోవడం మంచిది కాదని ఆయన అన్నారు గుడిసె వేసుకున్న ప్రతి వికలాం గుడికి మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయించాలని లేనిపక్షంలో వికలాంగులకు న్యాయం జరిగే వరకూ పోరాటం నిర్వహిస్తామని ఉంటే భూమి తల్లి ఒడిలోఉంటాం లేదంటే జైల్లో ఉంటాం తప్ప వికలాంగులకు అన్యాయం జరిగితే ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ కార్యదర్శి పేదుళ్ళపల్లి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పీవీ రమణ పడిన వెంకటరమణ స్థానిక నాయకులు మునిరత్నం కదిరుల్ల ఖాదర్ బాషా సుబ్బయ్య వికలాంగులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

(మొదటి పేజీ తరువాయి)

వంగల శశి భూషణ్ రెడ్డి, సింగారెడ్డి రామచంద్రారెడ్డి, జనసేన నగర అధ్యక్షులు మాలే శివ, హరిప్రసాద్, బాలకృష్ణ యాదవ్, బొమ్మన సుబ్బరాయుడు, బొజ్జ తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ, ప్రజా సంఘాల ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

చట్టాన్ని అమలు చేయడానికి పూనుకోవడం ముమ్మాటికీ పిరికిపంద చర్యే అన్నారు. దేశంలోని కోట్ల మంది బీసీ కులాల ప్రజలు తమ ఆర్థిక సామాజిక స్థితిగతులను తమ జనాభా శాతాన్ని ఎంతో తేల్చడానికి జనాభా లెక్కల సేకరణ చేపట్టండి అని దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తా ఉంటే బీసీల లెక్కలు తేల్చకుండా వారికి స్పష్టమైన హామీ ఇవ్వలేక పారిపోతూ ముస్లిం మైనార్టీలను శత్రువులుగా చూపే కుట్రకు పూనుకోవడంలో భాగమే ఈ సీఏఏ చట్టమని అన్నారు. ఎన్ వెంకట శివ, రామ్మోహన్ రెడ్డి, ఎం వి సుబ్బారెడ్డి మక్బూల్ బాషా, విజయలక్ష్మి, కేసి బాదుల్లా, దస్తగిరి రెడ్డి, చంద్రారెడ్డి, గంగా సురేష్, మనోహర్ రెడ్డి, మద్దిలేటి, వలరాజు, వెంకట్ రాముడు, భాగ్యలక్ష్మి, హమీద్, సుబ్బరాయుడు, ఆర్ బాబు పార్టీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : కక్షిదారులు క్షణికావేశంతో కేసులు పెట్టుకొని జైలుకు వెల్లకుండా చిన్న చిన్న గొడవలు సర్దుకొని రాజీమార్గమే రాజమార్గమని లక్కిరెడ్డిపల్లి కోర్టు సివిల్ జడ్జీ షేక్ పైజున్నీసా పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లె సివిల్ కోర్టులో జాతీయ లోకాదలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లె, గాలివీడు, రామాపురం, మండలాలకు సంబందించిన కేసులు, బ్యాంక్ నుంచి తీసుకున్న రుణాలు, మొండి బకాయలు, సివిల్ కేసులకు సంబందించినవి లోక్ అదాలత్‌లో పరిష్కారం అయినట్లు కోర్టు వర్గాలు తెలిపారు. 27 కేసులకు గాను 32,97,023 రూపాయలు వసూలు అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జీ పైజున్నీసా మాట్లాడుతూ కక్షిదారులు క్షణికావేశానికి గురికాకుండా శాంత స్వభావంతో నడుచుకోవాలన్నారు. చిన్న చిన్న గొడవలు, భూ సమస్యలు, భార్యభర్తలు, గొడవలు పడకుండా గ్రామస్థాయిలోనే సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదలు, ఎంఎల్ రామచంద్రారెడ్డి, బాలాజిరెడ్డి, చెన్నక్రిష్ణయ్య, రెడ్డెయ్య, సిద్దయ్య, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో వైసీపీ నుండి టిడిపిలోకి 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం పప్పనపల్లె గ్రామపంచాయతీ వైఎస్ఆర్ సీపీ సర్పంచ్ మూలే వెంకట లక్ష్మమ్మ, వైయస్సార్సీపి నాయకులు మూలే రాజగోపాల్ రెడ్డి, పడిగపాటి నారాయణరెడ్డి, మూలే వెంకట రమణారెడ్డి, మూలే వెంకట్రాం రెడ్డి, మూలే సుబ్బారెడ్డి, పగిడపాటి సుబ్బిరెడ్డి, మూలే నాగార్జున రెడ్డి, మూల వెంకటచంద్ర,పిల్లి రాజా, బోనాల వీరాంజనేయ ఆచారి,మరియు వారి అనుచర వర్గం వైఎస్ఆర్ సీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడమైనది.ఈ కార్యక్రమంలో మైదుకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భీమయ్య, చాపాడు మండలం మాజీ అధ్యక్షుడు ద్వారశాల గురిరెడ్డి, చీకిరి వెంకటసుబ్బయ్య, జయభారత్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సుబ్బారెడ్డి, ఏపీ రవీంద్ర, మేకల బాబు, బి.యన్ శ్రీనివాసులు, రమణ, నాగమోహన్, ఇస్మాయిల్ భాష, పాలమాబు, బంకు ఓబులేసు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉపాధి పనులను విరివిగా చేపట్టాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులకు సూచించారు. ముఖ్యంగా కరువు మండలాలలో ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటికే ఆమోదం పొందిన సెల్ఫ్ ఆఫ్ గ్రూప్ పనులను ముమ్మరం చేయాలన్నారు. హౌసింగ్ లో 90 రోజుల పనులు పూర్తయిన వాటికి బిల్లుల చెల్లింపులు వేగవంతం చేయాలన్నారు. ఎన్నికల మోడల్ కోడ్ దృష్టిలో ఉంచుకొని ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా జిల్లాలో ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించాలని, వైద్య శిబిరాలలో గుర్తించిన రెఫెరల్ రోగులను ఆసుపత్రులకు వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే నీటి కలుషితం వల్ల డయేరియా ప్రబలకుండా తగు నివారణ చర్యలు తీసుకోవాలని, పట్టణ గ్రామీణ ప్రాంతాలలో జనన, మరణాలను పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి కొరముట్లను అభ్యర్థిగా ప్రకటించడంతో సంబరాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని ఇడుపులపాయలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 127 రైల్వేకోడూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గ అభ్యర్థిగా 5వ సారి ప్రకటించడంతో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆద్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు మహిళలు అబిమానులు వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పేరిట భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. 101 టెంకాయలు కొట్టి వీరాభిమాన్ని చాటుకున్నారు.వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి,ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కో ఆప్షన్ నెంబర్ అన్వర్ భాష, సర్పంచులు నాయని హరికృష్ణారెడ్డి, కోటగుండ్ల గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యం రాజు, దార్ల చంద్రశేఖర్, బుడిగి శివయ్య, శ్రీరాం వినోద్, ఉపసర్పంచ్ తోట శివసాయి, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, ఎంపిటిసి లు రౌఫ్, ఆంజనేయులు, తొండం రాజేంద్ర, మల్లు కృష్ణారెడ్డి, సింగమాల రాజగోపాల్, కొరముట్ల చంద్రశేఖర్, దామర్ల సిద్దయ్య డివి రమణ, నగిరిపాటి వెంకటేష్, దాడిశెట్టి సిద్దూ, భూంపల్లి నాగరాజ, మహమ్మద్ ఆజాద్, మాజీ జెడ్పిటిసి మారెళ్ళ రాజేశ్వరి, కసరం అరుణ, కొరముట్ల యూత్ తదితరులు పాల్గొని బాణ సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల పరిధిలోని మడితాడు పంచాయతీ మడితాడు ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్‌తో కలసి మానవతా సభ్యులు ఉపాధ్యాయులు రవీంద్రనాయుడు, ఇస్మాయిల్, ఉపాధ్యాయులు జాఫర్ పాల్గొన్నారు. విద్యార్థులకు నైతిక విలువలు పెరిగేలా వ్యాస రచనలు ఉపయోగపడతాయని మానవతా సంస్థ గురించి వివరించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన అజయ్ రెడ్డి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని ఎగువ ఈడిగపల్లెకు చెందిన (లైబ్రరీ) వెంకటరమణ కుమార్తె యోజన వివాహ కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి రాజంపేటలో ఓ కళ్యాణమండపంలో వివాహ కార్యక్రమానికి హాజరై నూతన అవధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట రెడ్డిచర్ల ధనుంజయ, పీడీ నాగార్జున, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నుండి వైసీపీలో చేరిన మాజీ కార్పొరేటర్ గుర్రం గంగాధర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ గుర్రం గంగాధర్ తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. డిప్యూటీ సీఎం అంజాద్‌భాష ఆధ్వర్యంలో కండువా కప్పి పార్టీలే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి మాజీ కార్పొరేటర్ గుర్రం గంగాధర్ ఎలక్ట్రికల్ ప్లంబర్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్, గుర్రం కొండయ్య వై.ఎస్. ఆర్.కాంగ్రెస్ పార్టీ విధానాలు మెచ్చి పార్టీలో చేరుతున్నామని వారన్నారు. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ, కుల, మతాలకు వర్గాలకు అతీతంగా జనరంజక పాలన అందిస్తున్న వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి సారథ్యంలో ఏర్పడే ప్రభుత్వం మాత్రమే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలతోనే ప్రజలు సంతోషంగా ఉండగలుగుతారని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాణా ప్రతాప్, జయచంద్ర రెడ్డి, తోట కృష్ణ, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, కార్పొరేటర్ బాలకృష్ణారెడ్డి, మహమ్మద్ షఫీ, గంగరాజు,మాస్టర్ అహ్మద్, సమరనాద్ రెడ్డి, శంకరాపురం సింధు, సునీత, మౌలాని, సాయి హుస్సేన్ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

చిలకలూరిపేట, బొప్పూడిలో బహిరంగ సభకు తరలిరండి

తెదేపా మండల అధ్యక్షుడు పల్లె రెడ్డప్ప

విశాలాంధ్ర - సుండుపల్లె : నేడు ఉదయం ఏడు గంటలకు తెలుగు దేశం,జనసేన, బిజెపి ఆధ్వర్యంలో చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడిలో భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ,జనసేన అధినేత పవన్ కళ్యాణ్,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు.తోపాటు ముఖ్య నాయకులు పాల్గొంటున్నారని బహిరంగ సభకు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు.ప్రజలు. ప్రతి ఒక్కరు పాల్గొనాల్సిందిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లేరెడ్డప్ప కోరారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్దవటం మండలం భాకరాపేట సమీపాన ఉన్న పోలీస్ బెటాలియంలో శనివారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెటాలియన్ కమాండెంట్ రవిశంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమర జీవి అయిన మహా పురుషుడు మరియు మహాత్మ గాంధీ బోధించిన సత్యము అహింస, అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెడ్ నాగేశ్వరప్ప, బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేసుల్లో రాజీ మార్గమే రాజమార్గం .. జడ్జి అంజని ప్రియదర్శిని

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : శాంతియుత స్థాపనే లోక్ అదాలత్ లక్ష్యమని కేసుల పరిష్కారంలో కక్షి దారులకు రాజీ మార్గమే రాజమార్గం అని జూనియర్ సివిల్ జడ్జి అంజని ప్రియదర్శిని పేర్కొన్నారు. శనివారం జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఇచ్చే తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమాన మన్నారు.కోర్టులలో ఉన్న క్రిమినల్, సివిల్, బ్యాంకు, యాక్సిడెంట్స్, వివాహ వివాదాలు తదితర కేసులన్ని కక్ష్య దారుల మధ్య రాజీకల్పించి, రాజీపూర్వకంగా పరిష్కరించుకోవచ్చన్నారు. కోర్టుల చుట్టూ తిరగకుండా విలువైన సమయాన్ని ఆదాతో పాటు ఏలాంటి కేసులు లేకుండా రాజీ కావచ్చన్నారు. రాజీ మార్గం ద్వారా కేసులకు సత్వర న్యాయం అందుతుందన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ను కేసులు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెండింగ్ కేసుల పరిష్కారం కోసం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలతో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. న్యాయవాదులు, పోలీసులు అందరి కృషి తో 75 కేసులను పరిష్కరించి రూ. 18,30,614 రూపాయలు అర్జీదారులకు ఇప్పించడం జరిగిందన్నారు. బార్ ప్రెసిడెంట్ అద్దేపల్లి వెంకటరామరాజు, సీనియర్ న్యాయవాది ఆర్ సి సురేష్ బాబు, ఏపిపి చిన్నబాబు, చంద్రమోహన్, అర్బన్ సిఐ టి.బాబు, టైపిస్టు భ్రమరాంబ, కోర్టు స్టాఫ్, పోలీసులు, కక్షి దారులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కళ్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ చేసిన -కందుల నాని

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పేదలు పెళ్లిళ్లు చేసుకోవాలంటే ఇంటి వద్ద వసతులు సరిగా లేక డబ్బులు పెట్టి కళ్యాణ మండపాలలో పెళ్లిళ్లు చేసుకోలేక ఇబ్బంది పడుతున్న పేదల కొరకు ఉచిత కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేస్తున్నామని కందుల చంద్ర ఓబులరెడ్డి (నాని) తెలిపారు కృష్ణాపురం నందు చుట్టుప్రక్కల గ్రామ పేద ప్రజల కొరకు ఉచిత కళ్యాణమండపం నిర్మించడానికి భూమి పూజ చేయడం జరిగింది అని తెలిపారు.రానున్న ఐదు నెలలలో ఈ కళ్యాణమండపం నిర్మాణం పూర్తి చేసి ప్రజల కొరకు వాడుకలోకి తీసుకొని వస్తామని కందుల మదన్ మోహన్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల కొరకు కళ్యాణ మండపం నిర్మాణం కందుల శివానంద రెడ్డి ఆశయం అని రాజేశ్వరమ్మ తెలిపారు.

హ్యూమన్ రైట్స్ఎస్సీ ఎస్టీ సెల్ ఇంచార్జిగావెంకటరమణ

విశాలాంధ్ర-రాయచోటి:ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాయలసీమ జోన్ ఎస్సీ ఎస్టీ సెల్ ఇంచార్జిగా వెంకట రమణను నియమించినట్లు శని వారం తెలిపారు .అన్నమయ్య జిల్లా ,రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలం గుట్టపల్లి గ్రామం, గుదియవాండ్లపల్లికి చెందిన సిరిపురి వెంకటరమణ . మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సీ ఎస్టీ ప్రజల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తానన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర- గాలివీడు: మండలంలోని గోరాన్ చెరువు గ్రామ పంచాయితీ పలు పల్లెల్లో ఏర్పడిన నీటి సమస్యను త్వరతిగతిన పరిష్క రిస్తామని నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,ఎంపి మిథున్ రెడ్డి లు హామీ ఇచ్చారని సర్పంచ్ దీప్తి అన్నారు. శని వారం నియోజక వర్గ కేంద్రంలో ఎమ్మెల్యే ఎంపి లను కలిసి గ్రామంలో వున్న త్రాగునీరు సమస్య రావడంతో యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని సర్పంచ్ దీప్తి,స్థానిక వైకాపా నాయకులు తెలిపారు.ఈసందర్భంగా సర్పంచ్ దీప్తి మాట్లాడుతూ కొన్ని చోట్ల గ్రామంలో భుగర్భ జలాలు అడుగంటి పోవడంతో పలు చోట్ల స్కీమ్ బోర్లలో నీళ్లు తగ్గాయని ,వున్న నీటిని వృదా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు.

డాక్టర్ సంపత్ కుమార్ స్ఫూర్తి తో రక్తదానం శిబిరం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలోని దీప బ్లడ్ సెంటర్ లో రక్తము కొరత లేని సమాజం నిర్మించాలని నిర్వహించిన ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజేషన్ తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ ద్వారా రక్తదానం చేస్తున్న రాయచోటి రక్తదాతలు పవిత్ర రంజాన్ అలాగే మండేటు ఎండల అనక లెక్క చెయ్యకుండా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చెయ్యడం అభినందనీయమని ప్రముఖ సంఘా సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ పేర్కొన్నారు. స్వీకరించిన రక్తాన్ని గర్భిణీ స్త్రీలకు , రోడ్డు ప్రమాదం నికి గురైనా వారికీ సకాలంలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారు కావాల్సిన ప్లేట్ లేట్స్ లను అందజేస్తామన్నారు. రాయచోటి యువకులు ఆదర్శంగా నిలుస్తున్నారని,వీరూ చేస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకొని యువత సామాజిక సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలన్నారు.రక్తదాన శిబిరంలో ఇంత మంది రక్తదాతలు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజేషన్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారూ కమిటీ కీలక సభ్యులు నవాజ్, అబుజర్, సమీర్, ముహమ్మద్, సుఫియాన్, సంధర్, బలాజీ, రాజేష్ అలాగే రక్తదాతలు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ప్రసాద్, చంద్ర హాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని గుట్టకాడ బలిజపల్లె ఆంజనేయస్వామి గుడి వెనుక చింతచెట్లు దగ్గర పేకాట ఆడుతున్నట్టు పక్కా సమాచారంతో స్థావరంపై దాడి చేసి 6 మంది పేకాటరాయలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 12వేల 40 రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్. కే.యం హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె పోలీసులు పాల్గొన్నారు.

నేడు బి.మఠంకు పుట్టా రాక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: నేడు మండలంలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీలోని ముద్దిరెడ్డిపల్లెలో బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిటిడి మాజీ చైర్మెన్, మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొంటారని మండల తేదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి -సిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని కోడూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.బాబు ప్రజలకు భరోసా కల్పించారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు రాజంపేట డిఎస్పి విఎన్ కె చైతన్య అద్వర్యంలో శనివారం ఉదయం కె.బుడుగుంటపల్లి గ్రామంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరగాలన్నారు. స్థానిక ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించు కోవాలన్నారు. బెదిరింపులకు భయపడవద్దని పోలీసులు అండగా ఉంటారని ప్రజలకు ధైర్యాన్ని కల్పించారు.ఎవరైనా బెదిరిస్తే వారి సమాచారం రహస్యంగా పోలీసులకు అందించి సహకరించాలని కోరారు. అనుమానిత ప్రాంతాలను ఆఖస్మిక తనిఖీలు చేపట్టారు. స్థానిక పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు కవాతులో పాల్గొన్నారు.

ఆర్‌టిఎస్ కువైట్ రీజినల్ కోఆర్డినేటర్ నాయని మహేశ్వర్ రెడ్డి సేవలు అభినందనీయం

ఏపీ ఎన్ఆర్టిఎస్ డైరెక్టర్ ఇలియాస్ బి.హెచ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప పట్టణం కుమార్ కుంటకు చెందిన షేక్ మహమ్మద్ రఫీ 6 నెలల క్రితం డ్రైవర్ పని కొరకు కువైట్ వచ్చాడు కువైటీ (స్పాన్సర్) ప్రతి రోజు కొట్టడం తిట్టడం చేసే వాడు ఇలా దినసరి చర్యలో భాగం అయింది. రెండు నెలలు ఓపిక పట్టి 4 నెలల క్రితం కువైటీ ఇంటి నుంచి పారిపోయి తెలిసిన వారి దగ్గర ఉన్నాడు విజా తీసిన ఏజెంట్ ను అడిగితే నీవు చెప్పకుండా పారిపోయావు నేను ఏమి చేయలేను అని చెప్పాడు. కొడుకు విషయం అమ్మకు తెలిసి బెంగ పట్టుకొని తమ 34వ డివిజన్ ఇంచార్జ్ షేక్ అలీ అక్బర్ దృష్టికి తీసుకెళ్లి మా అబ్బాయి కువైట్ కష్టాల్లో ఉన్నాడు ఎవరికో ఒకరికి చెప్పి ఇండియా పిలిపించి మార్గం చూడమని అభ్యర్థించారు. వెంటనే ఏపీ ఎన్ఆర్టిఎస్ డైరెక్టర్ ఇలియాస్ దృష్టికి తీసుకుని వెళ్లగా వెంటనే కువైట్ వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, ఏపీ ఎన్ఆర్టిఎస్ రీజినల్ కో ఆర్డినేటర్ నాయని మహేష్ రెడ్డి గారికి తెలపగా మహేష్ భారత రాయబార కార్యాలయం అధికారులతో మాట్లాడి షేక్ మహమ్మద్ రఫీ పై ఎటువంటి కేసులు లేకుండా జైలుకు పోకుండా అవసరం అయితే మరల కువైట్ వచ్చేటట్లు చేశారు. ఈ సందర్భంగా ఇలియాస్, బాలిరెడ్డి మాట్లాడుతూ ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో ఏపీఎన్ఆర్టిఎస్ అధ్యక్షులు మేడపాటి ఎస్ వెంకట్ గారి నేతృత్వంలో అను నిత్యం ప్రవాసాంధ్రుల సంక్షేమం సమస్యల పరిష్కారం కొరకు పని చేస్తుందని ఏపీ ఎన్ఆర్టిఎస్ కు రాష్ట్ర ప్రభుత్వ చెర్మెన్ గ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, సీఈఓ గా పి. హేమలత రాణి ఉన్నారని కువైట్ ఏపీఎన్ఆర్ టీఎస్ తరపున మన రాష్ట్ర వాసుల ఎన్నో సమస్యలను పరిష్కరించిన నాయని మహేష్ కి అభినందించారు. ఇండియా వెళ్ళేందేందుకు టికెట్ బాధితుడి స్నేహితుడు కుటుంబ సభ్యులు భరించారు అని తెలిపారు. బాధితుడు రఫీ మాట్లాడుతూ నేను కువైట్ ఇంటి నుండి వచ్చినప్పుడు ఏజెంట్ తో సహా చాలా మంది నీవు ఇండియా వెళ్లాలంటే జైలు కు పోయి పోవాలి మరల కువైట్ రాలేవు అని భయపెట్టారు. దేవుడి దయ వలన మన అక్బర్ అన్న ఇలియాస్ అన్న మహేష్ అన్న వారు చేసిన సహాయంతో నేను ఈ రోజు ఇండియా వెళ్లగలుగుతున్నానని వీళ్ళు ఎవార్ప నాకు తెలియదు నా సొంత అన్నల మాదిరిగా సహాయం చేశారు. ముఖ్యమంత్రి కి, మేడపాటి వెంకట్ కి, ఇలియాస్ కి, బాలిరెడ్డి కి ముఖ్యంగా నాయని మహేష్ అన్న కు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందు నాగరాజు, మన్నూరు చంద్రశేఖర్ రెడ్డి, పులపత్తూరు సురేష్ రెడ్డి, పోలి గంగిరెడ్డి, సయిూద్ నజర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే లక్ష్యం

మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి ఉద్ఘాటన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి యొక్క ముఖ్య లక్ష్యం అని మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి వార్డులో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా చైర్మెన్ లక్ష్మిదేవి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చైర్మెన్ లక్ష్మిదేవి మాట్లాడుతూ ప్రొద్దుటూరు అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రొద్దుటూరు లభివృద్ధి పధంలో పధంలో పయనిస్తుందని, అందుకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి కృషి ఎంతో ఉందని కొనిఆడారు. ప్రజలను శాశ్వితంగా త్రాగునీటి సమస్యను 130కోట్లతో పరిష్కరించారన్నారు. 52కోట్లతో కూరగాయల మార్కెట్ రూపుదిద్దుకుంటుందన్నారు. 5కోట్లతో పార్కు అభివృద్ధి, 4.50కోట్లతో బస్టాండు ఆధునీకరణ, 53కోట్లతో రామేశ్వరం-ఆర్టీపీపీ బ్రిడ్జి నిర్మాణం, 24కోట్లతో ఆర్ట్స్ కాలేజీ నూతన భవణాల నిర్మాణం, 7కోట్లతో క్లాక్ టవర్ ఏర్పాటు, నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి చేయడమే కాకుండా మైదుకూరు రోడ్డు స్మార్ట్ సిటి క్రింద అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాల్లో అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కు, ఎమ్మెల్యే రాచమల్లుకే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మెన్‌లు సీఎస్ ఖాజా మొహిద్దీన్, బంగారురెడ్డి, నాగరాజులతో పాటు వైసీపీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బీసీఆర్‌కే టిక్కెట్ ఇవ్వాలి

ఒంటిమిట్ట మండల కమిటీ ఏకగ్రీవ తీర్మానం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : బత్యాల చెంగల్‌రాయుడుకే రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టిక్కెట్ ఇవ్వాలని ఒంటిమిట్ట మండల కమిటీ ఏకగ్రీవం చేసినట్లు ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని స్థానిక హరిత హొటల్‌లో తెలుగుదేశం మండల కమిటీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఒంటిమిట్ట మండల క్లస్టర్ ఇన్‌చార్జి ఉన్నం కిరణ్‌స్వామి, రాజంపేట నియోజకవర్గం టీడీపీ రైతు ఉపాధ్యక్షుడు తుమ్మలకుంట ఈశ్వరయ్య, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఓబినేని సుబ్బమ్మ, మామిళ్ల ఈశ్వరయ్య, ఆంజనేయులు రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు బీసీఆర్ ఐదేళ్లు టీడీపీ వెంటే ఉండి కార్యకర్తలను మనోధైర్యం కల్పించి ఈ ఐదేళ్లు పార్టీకి ఎనలేని సేవలు చేసిన వ్యక్తి బత్యాల చెంగల్‌రాయుడు అని వాంన్నారు. అలా ఇవ్వని పక్షాన టీడీపీ కమిటీ సభ్యులందరు మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని వారు అధిష్టానానికి సూచించారు. ముఖ్యంగా బత్యాల చెంగల్ రాయుడు 2019 ఎన్నికలలో రాజంపేట నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి లేకపోవడంతో కోడూరులో ఉన్న బత్యాల చెంగల్‌రాయుడును టీడీపీ అధిష్టానం బీసీఆర్‌కు టీడీపీ టిక్కెట్ ఇచ్చిన నిలబెట్టిందని ఆ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బీసఆర్ కాకుండా మొత్తం రాష్ట్రమంతా ఓడిపోయారని దీనిని గుర్తించుకోవాలన్నారు. రాయలసీమలో టీడీపీ నామరూపాల్లేకుండా పోయిందని రాష్ట్రవ్యాప్తంగా బడా బడా నాయకులే ఓటమిపాలయ్యారని ఈ విషయాన్ని అధిష్టానం గుర్తుంచుకోవాలన్నారు. మాజీ మంత్రి నారా లోకేష్ కూడా ఓడిపోయినట్లు తెలిపారు. ఈసారి బీసీఆర్‌కు టిక్కెట్ ఇస్తే తన ప్రాణాలు అడ్డుపెట్టి విజయం సాధించి టీడీపీకి, చంద్రబాబుకు బహుమతిగా ఇస్తామన్నారు. బీసీఆర్ వ్యక్తి కాదని ఒక శక్తి అని వారన్నారు. అలాగే మైనార్టీ నాయకుడు షేక్ జిలానీబాష మాట్లాడుతూ టీడీపీ, జనసేన పార్టీలు బీజేపీతో పొత్తుపెట్టుకున్నా మైనార్టీలందరు టీడీపీ బత్యాల వెంటే ఉన్నారని దీన్ని గ్రహించుకొని బత్యాల చెంగల్‌రాయుడుకు టిక్కెట్ ఇవ్వాలని వారన్నారు. ఇవ్వని పక్షాన దానిమూల్యం రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ చెల్లించుకుంటుందన్నారు. వైసీపీ కోవర్టులు టీడీపీ టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నారని వారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మనుషులని వారన్నారు. చెంగల్‌రాయుడు టిక్కెట్ వరకే అభిప్రాయం తీసుకుంటున్నారని అవతలి వారికి ఇచ్చిన టిక్కెట్‌కు అభిప్రాయం తీసుకున్నారా అని వారన్నారు. ఇది మంచిపద్ధతి కాదని రాజంపేట నియోజకవర్గ సమస్యలు, భౌగోళిక పరిస్థితులు ఇతర ప్రాంతాల వారికి తెలియవని వారి అభిప్రాయం తీసుకోవడం తప్పన్నారు. తెలుగుదేశం పార్టీ పరిశీలకులు గుర్తించి రాయలసీమలోఒక్క టికెట్ అయినా ఇవ్వాలని కాపునాయకుడు తుమ్మలకుంట ఈశ్వరయ్య అన్నారు. బీసీఆర్‌కు టిక్కెట్ ఇవ్వని పక్షాన రాయలసీమ వ్యాప్తంగా బలిజలు, కాపులు తమ సత్తా చూపిస్తామని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధిష్టానం కళ్లు తెరిచి మరోసారి పరిశీలించి రాజంపేటకు అబ్జర్వర్‌ను పంపించి ఆరు మండలాల కార్యకర్తలను అభిప్రాయాలు సేకరించి అధిష్టానం తుది నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకుడు కరీముల్లా బాష, ఐటీడీపీ అధ్యక్షుడు మోదగుల హరి, పార్లమెంటు మైనార్టీ అధ్యక్షుడు అమానుల్లా, మండల బీసీ నాయకుడు అయ్యావారయ్య, ఆలూరి వెంకటసుబ్బయ్య, నామాల వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు గగ్గుటూరి మౌలాలి, బీసీ నాయకుడు చల్లా రోశయ్య, పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ సెఫ్టీ ఇన్స్పెక్షన్ చేసుకోవాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : హిందూ స్థాన్ పెట్రోలియం గ్యాస్ (హెచ్.పి) వినియోగ దారులందరూ తప్పని సరిగా ఇ.కె.వై.స (వేలిముద్ర), సెఫ్టీ ఇన్స్పెక్షన్ చేయించు కోవాలని హెచ్.పి గ్యాస్ ఏజెన్సీ అధినేత గరిశా వెంకటరెడ్డి నేడొక ప్రకటనలో వినియోగ దారులకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇ.కె.వై.సి, సెఫ్టీ ఇన్స్పెక్షన్‌ను ఉచితంగా చేస్తున్నామని, వినియోగ దారులందరూ తప్పనిసరిగా ఈ నెలాఖరులోగా చేయించు కోవాలన్నారు. ఇ.కె.వై.సి, సెఫ్టీ ఇన్స్పెక్షన్ చేయించుకోని వారికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే రాయితీలు రాక పోవ చ్చున్నారు. వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీ వద్ద గానీ, ఇళ్ల వద్దకు వచ్చే తమ సిబ్బంది వద్ద గాని ఇ.కె.వై.సి,సెఫ్టీ ఇన్స్పెక్షన్ చేయించు కోవాలన్నారు. తమ సిబ్బంది ఇంటి వద్ద గ్యాస్ కనెక్షన్‌ను పరిశీలించి ఇందుకు సంబంధించిన వివరాలను యాప్‌లో నమోదు చేస్తారని ఆయన తెలిపారు. ఇ.కె.వై.సి, సెఫ్టీ ఇన్స్పెక్షన్ చేయించు కోవడం వల్ల ఎటువంటి నష్టం వుండదని, బెనిఫిట్స్ వుంటాయని ఆయన పేర్కొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి ఉత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలో శని వారంఆర్టీసీ బస్టాండు దగ్గర ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద 124వ జయంతి ఉత్సవ కార్యక్రమం బద్వేలు పట్టణ అవోపా, వర్తక వ్యాపారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు హాజరై పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా . వర్తక వ్యాపారుల సంక్షేమ సంఘ జాయింట్ సెక్రటరీ కొప్పరపు ప్రసాద్ మాట్లాడుతూ ఆనాడు మద్రాసు రాష్ట్రంలో తెలుగువారు పడుతున్న తీవ్ర ఇబ్బందులు కష్టాలను గమనించిన గాంధీ అడుగు జాడల్లో నడుస్తున్న శ్రీరాములు ప్రత్యేక తెలుగు రాష్ట్రం కొరకు 58 రోజులు చెన్నైలో ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణ త్యాగం చేయడం వల్లనే ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటమే కాకుండా దేశంలో అనేక రాష్ట్రాలు భాష ప్రాతిపదికన ప్రత్యేక రాష్ట్రాలు గా ఏర్పడ్డాయి అన్నారు.వర్తక కులంలో అమరజీవి పొట్టి శ్రీరాములు పుట్టడం వర్తకులందరికీ గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా,వర్తక వ్యాపార సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కుందేటి సుబ్బారావు,టీచర్ సుబ్రహ్మన్యం అవోప మహిళా అధ్యక్షురాలు సముద్రాల మాధవి లత,సబద్వేలు పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్షులు సత్తాఆర్ తదితరులుపాల్గొన్నారు.అనంతరం అందరికీ మజ్జిగ వితరణ చేయడమైనది

మైనార్టీలపక్షపాతి జగన్మోహన్ రెడ్డి

మైనార్టీకి అత్యధిక సీటు ఇచ్చిన వ్యక్తి జగన్ ఏకైక వ్యక్తి

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్ : స్థానిక వైసీపీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపి అభ్యర్థి నిసార్ అహ్మద్ మాట్లాడుతూ తెలుగుదేశం అభ్యర్థి షాజహాన్ భాష అతని పాలనలో ప్రజలు కుచేసిన మేలు ఏమీ లేదని అని అన్నారు. షాజహాన్ భాషకు రాజకీయ బిక్ష పెట్టినది పెద్దిరెడ్డి కుటుంబమే అని అన్నారు. తెలుగుదేశానికి ఓటు వేస్తే బిజెపికి వేసినట్టే అని అన్నారు. ముస్లింలను చిన్న చూపు చూస్తున్న బిజెపిని జతకట్టిన పార్టీలకు ఓటు వేయకూడదని అని అన్నారు. వైసిపి పార్టీ అనుకో ఉంటే బిజెపితో పొత్తు ఎప్పుడో పొత్తు పెట్టుకునిఉండేదని కానీ ప్రజల సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి పొత్తు పెట్టుకోలేదని అన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పెద్ద రెడ్డి కుటుంబం పైన కానీ, వైసీపీ కార్యకర్తలపై తప్పుడు ఆరోపణలు చేస్తే సరైన బుద్ధి చెప్తామని అన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో అన్నదమ్ములు తోడుదొంగల్లాగా నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి, మున్సిపల్ చైర్మన్ మనూజా కిరణ్ రెడ్డి, వైసీపీ నాయకులు రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ లక్షాధికారి కావడమే వైయస్సార్ పార్టీ లక్ష్యం

ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర- సిద్ధవటం : ప్రతిపక్ష మాయమాటలు విని మోసపోవద్దని ప్రతి మహిళ లక్షాధికారి కావడమే వైయస్సార్ పార్టీ లక్ష్యమని ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మాధవరం-1 గ్రామపంచాయతీ సమీ పంలో ఉన్న కనకదుర్గ కళ్యాణమండపంలో వైయ స్సార్ చేయూత మెగా చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి హాజరై మెగా చెక్కుల పంపిణీ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట,సిద్ధవటం మండలాలు చెం దిన చేయూత లబ్ధిదారుల మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ,సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలు చెందిన మహిళలకు చేయూత ద్వారా సిద్ధవటం మండలానికి చెందిన 1808 సభ్యులకు 3,39 లక్షల రూపాయలు,ఒంటిమిట్ట మం డలానికి చెందిన1537 సభ్యులకు 2,88,19 లక్షల రూపాయలు నేరుగా వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు.నవరత్నాతో ప్రతి కుటుంబానికి న్యాయం జరిగిందని సంక్షేమ పథకాలు వైయస్సార్ పార్టీకే సాధ్యమని తెలియజేశారు. అనంతరం వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏ కుల రాజేశ్వరి రెడ్డిని మహిళలు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇరగంరెడ్డి,జడ్పిటిసి సభ్యుడు శ్రీకాంత్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నారపు రెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, శివయ్య మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, వైయస్సార్ పార్టీ అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ రెడ్డి, సింగం నీలకంఠారెడ్డి, సర్పంచ్ జానకిరామయ్య కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కమిటీ సభ్యులు గోపాల స్వామి, సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి మండల వైసీపీ యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, అల్లం చైతన్య మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు, ఏపిఎం, వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయానికి తాళాలు

బిల్లుల కోసం నీటి సరఫరా కాంట్రాక్టర్ల నిరసన

విశాలాంధ్ర -మదనపల్లి : వేసవిలో గ్రామీణ ప్రాంతా లలో ప్రజలకు త్రాగునీటి సరఫరా అందించామని అయితే సమేత బిల్లులు ఎప్పుడు వరకు మంజూరు కాలేదని కాంట్రాక్టర్లు నిరసన వ్యక్తపరిచారు ఈ ఈ కార్యాలయానికి చేరుకొని మూడు సంవత్సరాలు తమ నీటి సరఫరా బిల్లులు చెల్లించరా అంటూ అధికారులకు నిడదీశారు తంబాలపల్లి నియోజకవర్గంలోని మలకల చెరువు పెద్ద తిప్ప సముద్రం పెద్దమండెం బి కొత్తకోట కురబలకోట మండలాలలో అప్పటి కరువు లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసినట్లు బాధితులు తెలిపారు 2019 డిసెంబర్ నుండి 2020 మే వరకు ఆరు మండలాలలో సంబంధించి .3.63 కోట్ల బిల్లులు బకాయిలుగా ఉన్నాయని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తపరిచారు. అనంతరం ఈ ఈ ప్రధాన ద్వారానికి తాళాలు వేసి నిరసన తెలిపారు. అక్కడికి చేరుకున్న ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీహరి కాంట్రాక్టు తో మాట్లాడుతూ ఇప్పటికే విడుదలవారీగా నీటి బిల్లులు 1.78 కోర్టు చెల్లించామని మిగిలిన బిల్లులు ప్రభుత్వం నుంచి విడుదలైన తక్షణమే తమ తమ ఖాతాలలో జమ చేస్తామని తెలిపారు

ఎన్నికల నిబంధనలు పాటించండి-ఎస్ఐ విద్యాసాగర్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండ లంలో ఉన్న గ్రామాల వారీగా వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఎన్నికల నిబంధనలను పాటించాలని ప్రతి గ్రామంలో పోలీస్ నిఘా ఉంటుందని బ్ర హ్మంగారి మఠం ఎస్ఐ విద్యాసాగర్ పేర్కొ న్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావ డంతో రాజకీయ నేతలు దృష్టిలో పెట్టుకొని మద్యం, డబ్బులకు ఓటర్లను బలోపేతం చేయకుండా చూడాలని, ఓటర్లపైన కక్ష సాధింపుతో మాకు ఓటు వేయాలని వాళ్లను భయాందోళనకు గురిచేసినా కఠిన చర్యలు తప్పవని, ఇప్పటికే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో ఉన్న బైండోవర్ వారికి కూడ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, ఈ కౌన్సిలింగ్‌లో అన్ని గ్రామ పంచా యతీలలో ఇరు వర్గాల నాయకులకు కూడ అవగాహణ కల్పించామని ఎవరైన ఎన్నికల కమీషన్ నిబంధనలను, పోలీస్ నిబం ధనలను అతిక్రమించితే వారిపై కఠిన చర్య లు ఉంటాయని అన్నారు. ఎన్నికలు ముగిసే వరకు వారిపై ప్రత్యేక నిఘా ఉంటుం దన్నారు. ప్రజలు ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకునే విధంగా చూసుకోవాలని, అల్ల ర్లకు, ఘర్శణలకు చోటు చేసుకున్న వారిపై జీవిత కాలం వరకు కేసు నమోదు ఉం టుందని ఇది దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

టీడీపీ కార్యాలయం ప్రారంభం

ఆంధ్రనాడు-పీలేరు : గుఱ్ఱం కొండ మం డలంలోని మరిపాడులో టీడీపీ కార్యాలయం కిషోర్ కుమార్ రెడ్డి ఘనంగా ప్రారం భించారు.ఆయన మాట్లాడుతూ టీడీపీ, బిజెపి,జనసేన మహాకూటమి పొత్తు వైసిపి నాయకులు జీర్ణించుకోలేక బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలి కారు.గతంలో కేంద్రంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాల్లో తెలుగుదేశంపార్టీ క్రియాశీలక భాగస్వామిగా ఉండి రాష్ట్రానికి, ప్రజలకు అనేక ప్రయోజనాలు చేకూర్చిందని,నాడు వాజపేయి ప్రభుత్వం నుంచి మొన్నటి ఎన్డీఏ ప్రభుత్వం వరకు కలిసి పని చేయడం జరిగిందన్నారు.కేంద్రంతో మన భాగస్వా మ్యాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపయోగించడానికి పొత్తు అవసరమని,గత అనుభవాల నేపథ్యంలో అదే స్ఫూర్తితో మళ్ళీ నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసం పొత్తుచారిత్రికమన్నారు.బిజెపితో పొత్తు ముస్లింలకు ప్రమాదం అన్న వైసీపీ నాయ కుల అసత్య ఆరోపణలు అవాస్తవమని కిషోర్ కుమార్ రెడ్డి అందరికి అండగా ఉం టాడు ఎవ్వరికీ ఎవరు భయపడాల్సిన అవసరం లేదని కార్యకర్తల్లో జోష్ నింపారు.

కిషోర్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పీలేరులో ప్రచారం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీలో టీడీపీ శ్రేణుల ప్రచారం ఊపందుకొంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పీలేరు పట్టణంలోని పట్టణ అధ్యక్షులు దళవాయి సురేష్ కుమార్ రెడ్డి,అలియాస్ కంచి సూరి టీడీపీ కార్యకర్తలతో ప్రచారం చేపట్టారు. పట్టణ అభివృద్ధి, యువత, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు,దీపం పథకం కింద గృహిణిలకు సంవత్స రానికి3 సిలిండర్లు, ఆడబిడ్డ నిధి కింద నెలకు1500 రూపాయలు, బిసిల కోసం ప్రత్యేక చట్టం, ప్రతి ఏటా పండుగ కానుకలు పునరుద్ధరణ చేయటానికి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి కిషోర్ కుమార్ రెడ్డిని గెలిపించాలనికోరారు.ఈ కార్యక్ర మంలో మండల ప్రధాన కార్యదర్శి, లక్ష్మీకర, చెన్నారెడ్డి కాలనీ హరి, రమణ,వెంకటేష్, కాలేష, వాసు, వెంకీ, మురళి, రమేష్, లోకి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆలోచనలతో ముందుకు వెళ్లాలి

: వైస్ ప్రిన్సిపాల్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి సైన్స్, మదనపల్లె నందు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగము వారు ఇన్నో టెక్ స్పార్క్ ప్రోగ్రాంను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల లోని నూతన ఆలోచనలను ఈ కార్యకమంలో ఇతరులతో పంచుకోవడానికి ఒక మంచి అవకాశం అన్నారు. నేటి ఆధునిక మనిషి జీవన శైలిలో టెక్నాలజి ఓ భాగంగా మారిపోయింది అని, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్లెట్ ఇలా ఇటీవల అందుబాటులోకి వచ్చిన అనేకమైన స్మార్ట్ సాంకేతిక ఉత్పత్తులు ఆధునిక జనరేషన్‌కు అద్దం పడుతున్నాయని, ఈ నూతన ఆలోచనలను ఇలాంటి కార్యక్ర మంలో పంచుకోవాలని ఆయన అన్నారు. ఇలాంటి ఆలోచనల తోనే మనం విద్యార్థి స్థాయి నుంచి పరిశ్రమలు స్థాపించే స్థాయి కి ఎదగడానికి ఒకమంచి అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్, ఐఐసి కో-ఆర్డినేటర్ అరుణ్ కుమార్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అజిత్ జి. జోషి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర-బి.కొత్తకోట: అమం జీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను బి కొత్తకోటలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఆంధ్ర రాష్ట్ర త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడానికి 58రోజులు పాటుఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం ఉండాలని తపనతో తన ప్రాణాని కూడా లెక్కచేయకుండా పోరాడి సాధించిన గొప్ప త్యాగమూర్తిని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ థామస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటరమణ తాసిల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ వారి వారి కార్యాలయాల్లో వారు పాల్గొని పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించారు

దివ్యాంగుల సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం విడాలి

విశాలాంధ్ర-పీలేరు: -పీలేరు పట్టణం ఎస్‌కెడి నగర్‌కు చెందిన వై . చిట్టెమ్మ దివ్యాంగులైన తన ఇద్దరి బిడ్డలతో కలిసి తమ ఇంటి స్థలం సమస్యను పరిష్కరించడంలో రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం విడాలని స్థానిక రెవిన్యూ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. చిట్టెమ్మ కు నిరసనకు మద్దతుగా మాల మహా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తుమ్మల ధరణి కుమార్, పాలకుంట శ్రీనివాసులు పాత్రికేయులతో మాట్లాడుతూ పీలేరు పట్టణం యస్ కె డి నగర్ కు చెందిన వై . చిట్టెమ్మకు చెందిన ఇంటి స్థలాన్ని బత్తల ప్రసాద్ అనే వ్యక్తి ఇంటి స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టాడని ఇదేమని చిట్టెమ్మ నిలదీయండతో ఆమెపై దౌర్జన్యానికి దిగి నీకు దికున్న చోట చెప్పుకో అని భయభ్రాంతులకు గురి చేయడంతో పలుమార్లు చిట్టెమ్మ రెవిన్యూ అధికారులకు వినతి పత్రాలు సమర్పించి మొరపెట్టిన వారు నిమ్మకు నిరేతినట్టు వ్యవహారించడంతో విదిలేని పరిస్థితిలో ఫిబ్రవరి నెల 29వ తేదిన పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రా రెడ్డికి వినతిపత్రం సమర్పించగా అయన పీలేరు తహసీల్దార్ కు సిఫారసు చేస్తూ ఆమెకు సత్వర న్యాయం చేయాలని తెలిపారని అన్నారు.దాంతో స్థానిక యం. ఆర్. ఓ.ను కలువగా అయన ఆర్.ఐ, మరియు విఆర్ఓకు సిపారసు చేసి వెంటనే రిపోర్ట్ ఇవ్వమని ఆదేశించారు. ఐతే ఆంఐ చాణుక్య, విఆర్ఓ ఎర్రయ్య, చిట్టెమ్మను దివ్యాంగులైన తన ఇద్దరి బిడ్డలను కాళ్ళు అరిగేలా రెవిన్యూ కార్యాలయం, సచ్చివాలయం,చుట్టూ తిప్పుకుంటు బాధితుల పట్ల దురుసుగా వ్యవహారిస్తూ సమస్యలపై వచ్చి మమల్ని విసిగించకండి కార్యాలయం ఆవరణలో కనపడకూడదని , బాధితుల పట్ల ఆ మర్యాదగా వ్యవహరించడం జరిగిందని తెలిపారు. ఈ మధ్యకాలంలో కూడ పీలేరుకు విచ్చేసిన జాయింట్ కలెక్టర్ ని కలసి వినతి పత్రం సమర్పించి తమకు న్యాయం చేయాలని కోరడంతో అందుకు జాయింట్ కలెక్టర్ చిట్టెమ్మ సమస్యను పరిష్కరించాలని తహసిల్దార్ రెఫర్ చేసినా కూడా రెవెన్యూ అధికారులు పట్టించకపోవడంతో రెవిన్యూ కార్యాలయం ముందు దాదాపు 30 నిమిషాలు ధర్నా చేపట్టడంతో ప్రజలు కు, రెవెన్యూ సిబ్బంది కి కార్యాలయం లోపలికి, బయటకి రాకపోకలకు ఇబ్బంది కలగడంతో డి.టి, విజయ్ రెడ్డి చరవాణి ద్వారా కలికిరిలో ఉన్న తహసిల్దార్ కి సమాచారం ఇవ్వడం జరిగిందనితెలిపారు.తహసిల్దార్ ఫోన్ లో నాయకులతో మాట్లాడి రేపు ఉదయం స్వయంగా తానే వచ్చి కబ్జా గురైన స్థలాన్ని సందర్శించి చిట్టెమ్మకు న్యాయం చేస్తానని తహసిల్దార్ స్పష్టమైన హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

గెలుపు కాదు మెజార్టీయే లక్ష్యం

విశాలాంధ్ర-రామసముద్రం: మదనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపు ముఖ్యం కాదని అంతకన్నా మెజార్టీ సాధించడమే లక్ష్యమని రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు శనివారం మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాషను ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో రామసముద్రం మండలంలో పది నుండి 12,000 వేల వరకు తెలుగుదేశం పార్టీకి మెజార్టీ తీసుకొస్తామని చెప్పారు మండలంలోని అందరూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి అత్యధిక మెజార్టీతో షాజహాన్ భాషను గెలిపించుకుంటామని చెప్పారు కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గౌని వారిశ్రీనివాస్ గౌడ్ మాజీ జెడ్పిటిసి ముని వెంకటస్వామి మాజీసర్పంచ్ రెడ్డి శేఖర్ అల్తాఫ్ భాషా మేస్త్రి రామచంద్ర వేణు మట్లవారిపల్లె కృష్ణమూర్తి జయప్రకాష్ నాయుడు శంకర్ నాయుడు తిప్పన్న జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ లో 38 కేసులు పరిష్కారం

ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి.సుంకర శ్రీదేవి

విశాలాంధ్ర-పీలేరు : -పీలేరు కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగినది.ఈ జాతీయ లోక్ అదాలత్ రెండు బెంచులకు గాను మొదటి బెంచ లో సుంకర శ్రీదేవి ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి బెంచ్ లో మోటార్ వాహన కేసులు.8, రెండవ బెంచ్ లో కె. రవి, సీనియర్ సివిల్ జడ్జి బెంచ్ లో 30 కేసులు పరిష్కారం జరిగింది. రెండు బెంచు లకు గాను 38 కేసులు పరిష్కారం జరిగింది. రాజీ చేసుకోవడం వల్ల కాలయాపన అధిక ఒత్తిడి నుండి పరిష్కారం చేసుకునే విధంగా ప్రజలకి ఇది సరైన అవకాశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెంచ్ మెంబర్స్ గాను తెనాలి రామ సుబ్రహ్మణ్యం మరియు పివి రమణ రెడ్డి గారు పాల్గొన్నారు. అలాగే న్యాయవాదులు పోలీస్ అధికారులు కోర్టు కానిస్టేబుల్స్ ట్యాంక్ అధికారులు ఇన్సూరెన్స్ అడ్వకేట్స్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ అభయ హస్తంతోనే పేద ప్రజలకు న్యాయం

విశాలాంధ్ర-మదనపల్లి : కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ఇందిరమ్మ అభయం కార్యక్రమాన్ని తీసుకెళ్లి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకతను తెలియజేస్తున్న నియోజకవర్గ నాయకులు ఎస్ రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు కాంగ్రెస్ను ఆదరిస్తే ప్రత్యేక హోదా తెచ్చుకోవచ్చని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ న మరో మారు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మీనా కుమారి,జిల్లా సెల్ ఉపాధ్యక్షులు రవీంద్ర, మదనపల్లి రూరల్ మండల అధ్యక్షులు వై సురేంద్ర రెడ్డి, నిమ్మనపల్లి మండల అధ్యక్షులు పి ముబారక్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు రఫీ,పట్టణ ఉపాధ్యక్షులు పి పాలేటి, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, పట్టణ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అలీ, మదనపల్లి మైనారిటీ అధ్యక్షులు సమీర్, పట్టణ మైనారిటీ అధ్యక్షులు మహబూబ్ పీర్, రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, నిమ్మనపల్లి బి సి సెల్ అధ్యక్షులు నాగరాజు, అమీర్జాన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సయ్యద్, దిలీప్, అర్షద్, మహిళలు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవంలో నల్లారి

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు నియోజకవర్గంలోని వాల్మీకి పురం మండలంలోని చింతపర్తి గ్రామంలో టీడీపీ,జనసేన నాయకులు,కార్యకర్తలు, తెలుగు యువత ఆధ్వర్యంలో నినాదాలతో దద్దరిల్లేలా ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ చేపట్టారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రాకతో బాణసంచాలు, మేళతాళాల వాయిద్యాలు గజపూలమాలలతో భారీగా స్వాగతం పలికి పూలవర్షం కురిపించారు.ఆయన చింతపర్తి గ్రామం చారాల వాండ్ల పల్లి తోపాటు పలు గ్రామాల్లో బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా ప్రచారం చేస్తూ పలు సంక్షేమాలను వివరించారు.

షాజహాన్ బాషాను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా ను భార్య మెజార్టీతో గెలిపించుకుందామని జనసేన నాయకులు శ్రీరామ రామాంజ నేయులు పిలుపునిచ్చారు. శనివారం మన అభ్యర్థి షాజహాన్ భాష నివాసం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ ఎమ్మెల్యే టికెట్ షాజహాన్ భాషకుఇవ్వడంతో పండగ వాతావరణం నెలకొంది. ఎమ్మె ల్యేగా గెలిస్తే చేయబోయే పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మస్తాన్, టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, నాగూరువలి, సంసిర్ ,ఖాజా హుస్సేన్,బాలు స్వామి,మాజీ కౌన్సిలర్లు రాధా, నీలకంఠ, పులి మహాలక్ష్మి, రాగినేని రఘుపతి, పూలకుంట్ల హరిప్రసాద్,లతో పాటు టిడిపి, జనసేన, బిజెపి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రిని ఆశ్రయించిన చీటీల బాధితులు

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి పట్టణంలో చీటీలు వేసి నష్టపోయిన తమకు న్యాయం చేయాలని మదనపల్లె కు చెందిన బాధితులు మంత్రి పెద్దిరెడ్డి సదుం మండలం లోని ఎర్రతి వారి పల్లి నందు మంత్రి నివాసం శనివారం బాధితులు కలిసి స్థానిక వైఎస్ఆర్ గ్రాండ్ నిర్వాహకులు ఎయిర్టెల్ సుధాకర్ రెడ్డి వద్ద చీటీలు వేసి తాము తీవ్రంగా నష్టపో యామని విన్నవించారు. అంతే కాకుండా ఎన్నో సంవత్సరాలుగా అతని వద్ద నమ్మకంగా చీటీలు వేస్తూ ఉన్నామని అయితే కొన్ని నెలలుగా తమకు చెల్లించాల్సిన చీటీ డబ్బులను ఇవ్వాలని కోరగా ఇవ్వకుండా తనకు సంబంధం లేదని మోసం చేశాడని, మరియు అతను వద్ద పనిచేస్తున్న కృష్ణారెడ్డి మీద వేస్తున్నారని ఈ విషయమై కృష్ణారెడ్డిని నిలదీయడంతో కృష్ణారెడ్డి తాను కేవలం చీటీలు కలెక్షన్ చేసే బాధ్యత మాత్రమే తనదని ఓనర్ సుధాకర్ రెడ్డి నని తెల్పి చెప్పడంతో అతనిపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, భాషాలపై కేసు నమోదు చేశారని తెలిపారు. మంత్రి ౹ెతమ గోడును విన్న వెంటనే డిఎస్పీ ప్రసాద్ రెడ్డికిలో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలన్నారు.

సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర – రామాపురం : ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఒకే దఫా రెండు డిఏలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి పిఆర్ టి యు రాష్ట్ర నాయకులు జమాల్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ సయ్యద్ ముజోహార్ లక్ రవాణా శాఖ ఉద్యోగి ఎస్ చాంద్ బాషా కృతజ్ఞతలు హర్షం వ్యక్తం చేశారు. గత ఏడాది జనవరి నుంచి ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వాల్సిన డి ఎ 3.64 శాతం అలాగే గత ఏడాది జులై ఒకటో నుంచి ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వాల్సిన మరో డీఏ 3.64 శాతం మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. జగన్ ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని రుజువు చేశారు అంగన్వాడీ వర్కర్ల ఆయాల సమ్మె కాలానికి వేతనం వర్తించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. రాష్ట్రంలో మోడల్ స్కూల్లో పనిచేస్తూ రెగ్యులర్ టీచింగ్ సిబ్బంది కోరిన కోరికను రాష్ట్రప్రభుత్వం నెరవేర్చింది వారిని పాఠశాల విద్యాశాఖలో వీరనం చేసింది తద్వారా వారి పదేళ్ల కోరికను నెరవేర్చింది.

ఇళ్ల పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-చెన్నూరు : అర్హులైన పేదలకు ఇంటిపట్టాలను ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పంపిణీచేశారు. శనివారం చెన్నూరులోని పార్కు ఆవరణంలో ఎంఆర్ఓ ప్రకాష్‌బాబు ఆధ్వర్యంలో పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 881 మందికి పట్టాలను పంపిణీ చేయడం గర్వకారణమని ప్రతి పేదవాడికి ఇళ్లు ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశ్యమన్నారు. ఇళ్లు నిర్మించి వారికి పట్టాలు ఇవ్వడం శుభపరిణామమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, మండల కన్వీనర్ జీవన్ భాస్కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), యువ నాయకుడు రఘురామిరెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, రామనశ్రీలక్ష్మీ, వారీస్, నారాయణరెడ్డి, చంద్రాయాదవ్, పీసీ కేశవరెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, చల్లా వెంకటసుబ్బారెడ్డి, ఎర్రసాని మోహన్‌రెడ్డి, కల్యాణ్, అల్లి శ్రీరామమూర్తి, హరి, బీసీ యువ నాయకులు నిత్యపూజయ్య, వార్డు మెంబర్ మహేశ్వర్‌రెడ్డి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైవియులో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర-కడప వైవీయూ : తెలుగువారి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శనివారం యోగివేమన విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి విసి ఆచార్య చింత సుధాకర్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రఘునాథరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రం నుంచి ప్రత్యేక ఏపీకోసం శ్రీరాములు చేసిన త్యాగాన్ని గుర్తుకు తెచ్చారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జీవితంలోని ప్రధాన అంశాలను ప్రస్తావిం చారు. వైవీయూలోని బోధన బోధ నేతల సిబ్బంది పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాలు ఉంచి నివాళి తెలిపారు.

ఆడపిల్లల శాతం మగ పిల్లలతో సమానంగా ఉండాలి

విశాలాంధ్ర-తొండూరు: నేటి సమాజంలో ఆడపిల్లల శాతం మగ పిల్లలతో సమానంగా ఉండాలని డిప్యూటీ డెమో రమణమ్మ పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శనివారం పోషణ పక్వాడ 15 రోజుల కార్యక్రమం సందర్భంగా గర్భవతులకి, బాలింతలకు, కిశోర బాలికలకు రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించారు కార్యక్రమంలో డిప్యూటీ డెమో రమణమ్మ పోషకాహారం, ఆరోగ్య ఆహార పద్ధతులు, మహిళ ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. గర్భస్థ పూర్వ, పిండ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం గురించి తెలుపుతూ ఆడపిల్లల శాతము మగ పిల్లలతోపాటు సమానంగా ఉండాలని, గర్భవతులు మొదటి కాన్పు ఆడపిల్ల కలిగి రెండవ గర్భం కలిగి ఉన్నవాళ్లు స్కాన్ సెంటర్ కి పోయినపుడు ఆడ, మగ గురించి స్కాన్ సెంటర్లో యజమాని అడగరాదన్నారు. అలా అడిగినచో చెప్పినవారికి చెప్పించు కున్న వారికి చట్ట ప్రకారము శిక్ష విధిస్తా న్నారు. ఈ. కార్యక్రమంలో డాక్టర్. రేష్మ మాట్లాడుతూ ప్రతి గర్భవతి గర్భవతి అయినది మొదలు అన్ని రకాల వైద్య పరీక్షలు ఆరోగ్య కేంద్రం నందు గాని లేదా గవర్నమెంట్ హాస్పిటల్స్ నందు గాని వేయించుకోవాలన్నారు. రక్తహీనత ఉన్నవాళ్లు ఐరన్ సుక్రోస్ ఇంజక్షన్లు లేదా అవసరమైతే రక్తం ఎక్కించుకోవాలని కోరారు. గర్భవతులకి బాలింతలకి కిశోర బాలిక బాలికలకు రక్త పరీక్షలు చేశారు. ఐరన్ టాబ్లెట్స్ అందించారు.

పరమేశ్వర్ యాదవ్, చంద్రను పరామర్శించిన పోతిరెడ్డి రెడ్డయ్య

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని అట్లూరు గ్రామపంచాయతీ అట్లూరు క్రాస్ రోడ్ కాలనీలో ఉండే టిడిపి నాయకులు పరమేశ్వర యాదవ్, మరియు చెండువాయి కాలనీలో ఉండే చంద్ర లు అనారోగ్యంతో గుండె సంబంధిత బైపాస్ సర్జరీ తిరుపతి పట్టణం నారాయణాద్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న టిడిపి నాయకులు పరమేశ్వర్ యాదవ్, అలాగే ఆటో ప్రమాదంలో కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని తిరుపతి పట్టణంలోనే రమాదేవి ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న చంద్ర లను ఇరువురిని ఒకేసారి అట్లూరు మండల టిడిపి నాయకులు ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవలు తిరుపతి పట్టణంలోని ఆసుపత్రులకు వెళ్లి పరామర్శించారు. ఇరువురి ఆరోగ్యం విషయమై కుటుంబ సభ్యులతో రెడ్డయ్య ఆరా తీశారు. పరమేశ్వర్ ,చంద్రలు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఇంటికి తిరిగి రావాలని రెడ్డయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొత్తపి. నరసింహ, అగ్రహారం నరసారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, టైలర్ కాసల. ఐవారయ్య పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చదువు, చదువు ద్వారా వచ్చే విజ్ఞానం ఎవరి ఆస్తి కాదని దానిని, దానిని ఎవరు దొంగలించలేరని, చదువు నీకు సమాజంలో ఉన్నత గౌరవాన్ని ఉన్నత పదవుల్ని సంపాదించి పెడుతుందని, ప్రతి ఒక్కరూ చదువును ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకి చేరుకోవాలని, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏలూరి ప్రభుదాస్, కామాక్షి పెయింట్ కాంట్రాక్టర్ నారకట్ల కులాయప్ప అన్నారు. శాంతి సేవా సొసైటీ ఆధ్వర్యంలో మద్రాస్ రోడ్డు మరియు ప్రకాష్ నగర్ లోని పదవ తరగతి పరీక్షలు రాస్తున్న బాలుర, బాలికల హాస్టల్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల పట్ల అవగాహన కల్పిస్తూ, పెన్ను ప్యాడ్ ను వారు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవనాలు ఇతర నిర్మాణాలు నిర్మించడానికి ఏ విధంగా అయితే ప్రణాళికలు తయారు చేసుకుంటారో అదే విధంగా చదువుతున్న ప్రతి వారికి ఏమి సాధించాలనో ఎక్కడ స్థిరపడాలనో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉండాలన్నారు. సాధారణ పరీక్షల లాగానే రాసినప్పుడే ఉన్నత చదువులు చదవగలరని దాని ద్వారా మీకు మీ కుటుంబానికి దేశానికి కీర్తి కిరీటాలుగా నిలువగలరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి సేవ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మడగలం ప్రసాద్, రాయలసీమ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి తస్లీమ్, స్రవంతి, అమృత, ఎలిజబెత్, హాస్టల్ వార్డెన్స్, లీలావతి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అంజన్న సన్నిధిలో వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో శనివారం వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేంపల్లె మండలం ఇడుపులపాయలో సీఎం జగన్ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించిన విషయమ తెలిసిందే. ఈ క్రమంలో రాజంపేట వైసీపీ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి, రాయచోటి, రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు గండిక్షేత్రంలో వీరాంజనేయ స్వామికి పూజలు చేశారు. రాగల సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించాలని వీరాంజనేయస్వామి వేడుకున్నారు. వేలాది మంది భక్తులతో పాటు వారు కూడా ఆంజనేయస్వామి వారిని దర్శనం చేసుకున్నట్లు ఈవో ముకుందరెడ్డి, చైర్మన్ కావలి కృష్ణతేజలు వెల్లడించారు.

ఘనంగా అమరజీవి జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ ఎస్ ఎమ్ ఎస్ బేగ్ ఆధ్వర్యంలో అమరజీవి చిత్రపటానికి నివాళులర్పించారు. డాక్టర్ ఎం.ఎస్.బేగ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం తపాలాబిళ్ళ ఆవిష్కరించిందని, రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు శ్రీ పొట్టి శ్రీరాములు నామకరణం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. చివరిగా స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వంటి నాయకులు చేసిన పోరాటాలు మన అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో సత్య సాయి సేవ సంస్థ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో గెలుపొందిన వేజేతలకు డాక్టర్ ఎం.ఎస్.బేగ్ గారు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రాజ శేఖర్, ఎన్వి సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ కూలర్ వితరణ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని అటవీ క్షేత్ర కార్యాలయానికి వాటర్ కూలర్ వితరణ అందించారు. పట్టణ పరిధిలోని 21 వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ సమకూర్చిన ఈ వాటర్ కూలర్ ను వైసిపి మున్సిపల్ ఇన్‌చార్జి వైయస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా శనివారం అధికారులకు అందజేశారు. వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో రాణి తోపుకు విచ్చేసే సందర్శకుల కోసం రూ.20వేలు విలువ జేసే వాటర్ కూలర్ ను వితరణ అందజేయడం అభినందనీయమన్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ ఇంచార్జి లు పార్నపల్లి కిశోర్ చంద్రమౌళి పాల్గొన్నారు.

భక్తులకు అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం బిదినంచర్ల గ్రామంలో శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో దంతెలపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాగవత సప్తాహం కార్యక్రమాన్ని పురస్కరించుకొని బి ఎన్ బ్రహ్మానందరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు సుభిక్షంగా ఉండాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో జెడ్పీటీసీ ఝాన్సీరాని, అనంతపురం దత్త రాజమునీంద్రస్వామి, గౌరవాధ్యక్షులు చిన్న సుబ్బయ్య, అధ్యక్షుడు కంచిరెడ్డి, మీడియా ఇంచార్జ్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-లింగాల: మనం నివాసముంటున్న పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పులివెందుల లయోలా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అమల్‌ఆరోక్యరాజ్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కల్యాణీలు పేర్కొన్నారు. మండలంలోని బోనాల గ్రామంలో శనివారం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యా ర్థులతో ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన 22వ తేదీ వరకు గ్రామంలో ప్రత్యేక క్యాంపు నిర్వహించి వివిధ సేవలు అందిస్తారన్నారు. గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రపరచారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు నిరంజన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ పీవో గంగాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

హోం మంత్రికి స్వాగతం పలికిన డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర హెూం మంత్రి తామేటి వనితను కడప డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి సోషల్ రాష్ట్ర చైర్మన్ పులి సునీల్ కుమార్ 26వ డివిజన్ ఇంచార్జ్ చిగురుపాటి త్యాగ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఉన్న ఆమె కు పుష్పగిచ్చి మందించి స్వాగతం పలికారు ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న అంశాల ను ఆమె దృష్టికి తీసుకువచ్చారు.

కాపుల ద్రోహి ముద్రగడ..ఆకుల ప్రసాద్ బాబు

విశాలాంధ్ర - చెన్నూరు : కాపు బలిజల ద్రోహి ముద్ర గడ పద్మనాభం అని చెన్నూరు మండల టిడిపి కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల ప్రసాద్ బాబు పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాపుల ఉన్నతికి ఎంతోమంది కృషి చేశారన్నారు. మొదటి నుండి జగన్ కనుసన్నల్లోనే ముద్రగడ నడుస్తున్నారని, కాపులు బలిజలు ముద్రగడను తరిమికొట్టే రోజులు దగ్గరికి వచ్చాయన్నారు. ఎక్కడ ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్న డిపాజిట్ కూడా రాదని, కాపుల ఉన్నతిని జగన్ రెడ్డి కాళ్ల దగ్గర పెట్టారన్నారు. ఇలాంటి వ్యక్తిని కాపు నేతలు దగ్గరికి రానివ్వ కూడదన్నారు. తన స్వార్థం కోసమే ఉద్యమాన్ని నడిపారని, కాపులకు తీరని ద్రోహం చేశాడు అన్నారు. గతంలో కూడా ఇంట్లో ఉండి రకరకాల స్టేట్మెంట్లు ఇచ్చి తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు.

శ్రీవారి ఆలయ ప్రతిష్ఠకు ఏర్పాట్లు పూర్తి :ఈఓ కొండారెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహెూత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవాదాయ శాఖ ఈఓ కొండారెడ్డి పేర్కొన్నారు. శనివారం గాలివీడులో పర్యటించిన ఆయన పెద్దూరు బ్రాహ్మణవీధి శ్రీవారి ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను కమిటీ సభ్యు లతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ మార్చి 18,19,20వ తేదీలలో జరగబోవు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠకు విచ్చేయు భక్తులకు సౌకర్యాలు, పార్కింగ్, అన్నప్రసాధాల వితరణ ఏర్పాట్లపై సమీక్షించారు. 20 వతేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుండి పట్టణంలో జరగబోవు ఉత్సవమూర్తుల గ్రామోత్సవం అంత్యంత వైభవంగా నిర్వ హించేందుకు సన్నాహాలు పూర్తి చేశామన్నారు. ఈకార్య క్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు హరి కృష్ణ, వీరారెడ్డి,మణి కుమార్,రమేష్ పాల్గొన్నారు.

టూ టౌన్ సీఐగా అబ్దుల్ కలాం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు టూ టౌన్ సీఐగా అబ్దుల్ కరీం శనివారం బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్‌కు చెందిన ఆయన సత్యసాయి జిల్లాలో పనిచేస్తూ ప్రొద్దుటూరకు బదిలీపై వచ్చారు. శాంతి భద్రతలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని, అసాంఘీక కార్యక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం..ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రతిపేదవానికి ఆరోగ్యం అందుబాటులో ఉండేందుకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అధునాత న పద్దతిలో కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టి ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకోసం నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం చెన్నూరులో నూతనంగా నిర్మించిన 30 పడకల ఆసుపత్రిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని అందులో భాగంగా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేందుకోసం భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని స్థానికంగా 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా చూసుకోవాలన్నారు. వైద్యులు అందుబాటులో ఉండి రోగులను పరీక్షలు నిర్వహించాలన్నారు. హెచ్‌డీసీ కమిటీ మెంబర్లు తుమ్మలూరు రవీంద్రారెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డిలు డాక్టర్ సతీష్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ చీర్లసురేష్‌యాదవ్, మండల కన్వీనర్ జీవన్ భాస్కర్‌రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, అటవీశాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మీ, నిత్యపూజయ్య, ఎర్రసాని మోహన్‌రెడ్డి, కేశవరెడ్డి, చంద్రయాదవ్, అల్లి శ్రీరామమూర్తి, వారీష్, వైద్యాధికారి డా.సుతీష్, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయానికి అన్ని విధాల కృషి : ఇంటింటా ప్రచారం అంకిపల్లె చెంగయ్య

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే కాంగ్రెస్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని అంకిపల్లె చెంగయ్య ఈ సందర్భంగా మీడియా వారికి తెలియజేయడం అయినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నేను విశ్రాంతి పోలీసుగా అధికారిగా 37 సంవత్సరములు అనుభవం గల వాడను ప్రజలకు సేవచేసుకునేందుకు ముందుకు వచ్చి అధిష్టానం నాకు టిక్కెట్టు ఇస్తే నియోజకవర్గం లో ప్రతి ఒక్కరిని కలుపుకొని పార్టీకి అన్ని విధాల కృషి చేస్తానని ఈరోజు కొన్ని మండలాలలో గ్రామాలలో విస్తృతముగా తిరిగి వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని విధాల బాగుంటుందని మనందరం కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తారని అధికారంలోకి వచ్చిన వెనువెంటనే పలు సమస్యల మీద పోరాడి ముందుగా మహిళలకు 500 రూపాయలకే వంటగ్యాసు ఇస్తామని కాంగ్రెస్ బలోపేతానికి మీ అందరి సహకారం కావాలని ఇంటింటా ప్రచారాన్ని చేయడం జరిగింది అని తెలిపారు.

ఎన్నికలను పకడ్బంధీగా నిర్వహించేందుకు చర్యలు:కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: 2024 సాధారణ ఎన్నికలను పకడ్బంధీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జిల్లా ఎస్పీ కృష్ణారావులు పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంతో పాటు జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేశామన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ఫిర్యాదులు తీసుకుంటామన్నారు. జిల్లా స్థాయిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలు ఏర్పాటు ఏశామన్నారు. ర్యాలీలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అసత్య కథనాలను అరికట్టాలని ఈసీఐ గట్టి చర్యలు తీసుకుంటోందన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 15 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల పోలింగ్ శాతం 80 శాతం పెరిగేందుకు కృషి చేస్తామన్నారు. సున్నిత ప్రాంతాల్లో ఇప్పటికే కేంద్ర బలగాలతో జిల్లా వ్యాప్తంగా కవాతులు నిర్వహిస్తున్నామన్నారు. 85 ఏళ్లు దాటిన వృద్ధులు, 40 శాతం వైకల్యం కలిగిన వారు ఇంటి వద్ద ఓటు వేసే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటు వేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వారు వివరించారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది:జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శనివారం రాయచోటి కలెక్టరేట్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా... శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగ మూర్తి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడని కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుషుడన్నారు. ఆయన త్యాగ ఫలితంగా 1953 అక్టోబర్ 1 న కర్నూలు రాజధానిగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. అనంతరం తెలంగాణ ప్రాంతంలో తెలుగు మాట్లాడే జిల్లాలను కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడన్నారు. ఆయన అడుగుజాడలను స్మరించుకుంటూ, వారి జీవితం నుండి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో, దేశ భక్తితో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, బీసీసంక్షేమ శాఖ అధికారి సందప్ప, డిపిఆర్ఓ పురుషోత్తం, ఆర్టీసీ ఆర్ఎం రాము, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కడప లోక్‌సభ బరిలో డాక్టర్ కుంచం

విశాలాంధ్ర- పులివెందుల: రాగల సార్వత్రిక ఎన్నికల్లో కడప లోక్‌సభ నుంచి రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి పోటీ చేయనున్నారు. ఆ మేరకు ఆయన సమితి తరుపున విధి విధానాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా రాయలసీమకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ పెద్దలకు వినిపించేందుకు తాను ఎంపీ అభ్యర్థిగా పోటీచేయాలని నిర్ణయించుకున్నానన్నారు. రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలన్న నినాదంతో ముందుకు వెళ్తానని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు తొలి ప్రాధాన్యతనిస్తానని, వీలుకాని పక్షంలో కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలనే తన చిరకాల ఆకాంక్ష అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఇది వరకు ఎన్నో ఉద్యమాలు చేపట్టామన్నారు. ఏదో ఒక రోజున తమ ఉద్యమాలకు ఊపిరి లభిస్తుందని తెలిపారు. సీమ ప్రజలు తమ వైపే ఉన్నారన్నారు. ఎంపీ అభ్యర్థిగా తప్పక విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

ఖగోళ విషయాలపై విద్యార్థులలో ఆసక్తిని పెంచడమే లక్ష్యం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఖగోళ విషయాల పట్ల విద్యార్థులలో ఆసక్తిని పెంపొందించేందుకు ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలలో ఖగోళ ప్రయోగశాలలను ప్రారంభించామని అన్నమయ్య జిల్లా డెవలప్మెంట్ ఆఫీసర్ రాజేశ్వరి తెలిపారు. సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఖగోళ ప్రయోగశాల నిర్వ హణ విధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖగోళ వింతలను తెలుసుకోవడానికి, ఖగోళంపై అధ్యయనం చేసేందుకు ఈ ప్రయోగశాల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఐసిఐసిఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలో మొత్తం ఆరు పాఠశాలలలో ఖగోళ ప్రయోగశాలలను ఏర్పాటు చేశామన్నా. ఈ కార్యక్రమంపై శిక్షణ ఇవ్వడానికి ఢిల్లీ నుండి ప్రతినిధులు హాజరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, కమిటీ చైర్మన్ బుజ్జి రెడ్డి ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు.